ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 15.04.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు.
2. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో నిందితురాలిగా వున్న బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.సి కవితకు ఢిల్లీ కోర్టు ఈ నెల 23 వరకు జ్యుడిషియల్ కస్టడీ విధించింది.
3. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సిద్ధిపేట నుంచి రైతులు పోస్ట్ కార్డ్ ప్రచారం ప్రారంభించారు.
4. దేశంలో ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కావచ్చునని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

KISHAN REDDY

కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఈరోజు పార్టీ కార్యాలయంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ కాలంలో రైతులకు జరిగిన అన్యాయం గురించి ప్రముఖంగా మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోన్నదని ఆరోపించారు. రైతులకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దుయ్యపట్టారు. రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డొల్ల హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. సబ్సీడీలు, మౌలికసదుపాయాలు కల్పిస్తూ... ఎరువుల నల్లబజారును అరికడుతూ  నరేంద్రమోది ప్రభుత్వం వ్యవసాయం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు.

PN

KAVITHA

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసుకి సంబంధించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ కోర్టు ఈనెల 23వ తేదీ వరకు న్యాయ నిర్బంధానికి పంపింది. మూడు రోజుల పోలీస్ కస్టడీ ముగియడంతో సిబిఐ కవితను ఈరోజు కోర్టులో హాజరు పరిచింది. కవిత ఇంటరాగేషన్ లో సహకరించడం లేదని సిబిఐ కోర్టుకు తెలియజేసి, 14 రోజుల రిమాండ్ కోరగా, ప్రత్యేక కోర్టు తొమ్మిది రోజులు మాత్రమే మంజూరు చేసింది. కాగా, మార్చి 15వ తేదీన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కవితను అరెస్ట్ చేసిన విషయం శ్రోతలకు తెలుసు.

NSD

POSTCARD CAMPAIGN

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధిపేట రైతులు పోస్ట్ కార్డు ప్రచారం ప్రారంభించారు. అనేకమంది రైతులు

కలిసి జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఒక పోస్ట్ కార్డు రాస్తూ... రైతు భరోసా  కింద 15 వేల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వాలని, ధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని, 2 లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయాలని, రైతు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాఘాపూర్, చిన్నకోడూర్ గ్రామాలకు చెందిన రైతులు ఈ ఉత్తరాలు రాశారు.

PTC

DRINKING WATER

వనపర్తి, గద్వాల జిల్లాల్లోని  అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ తాగు నీరు ఉన్నందున ప్రతి గ్రామము, ప్రతి మున్సిపాలిటీకి నల్లా ద్వారా  తాగునీటిని అందించడం జరుగుతుందని పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి  శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా  తెలిపారు. జిల్లాలోని  జలాశయాల్లో  నీటి  నిల్వలు,  తాగునీటి  సరఫరా  పై తెలుసుకునేందుకు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలను సందర్శించారు. వనపర్తి జిల్లాలోని రామన్ పాడు, గోపాల్ దిన్నె రిజర్వాయర్లలో  ఇన్ టేక్ వెల్ లను  జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితర జిల్లా అధికారులతో కలిసి  పరిశీలించారు.

PN

CEO

రానున్న లోక్ సభ ఎన్నికల్లో 10 ఓట్లున్న కుగ్రామాల్లో కూడా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 20 కిలోమీటర్లు నడిచి వెళ్లి ప్రజలు ఓటు వేశారన్న వార్తల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అచ్చెంపేట

అసెంబ్లీ నియోజకవర్గం పెంటలో దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని గుడిగట్టులో 10 ఓటర్ల చొప్పున వున్నారు. ఈ కుగ్రామాలకు డ్యూటీ అధికారులను, పోలీసు బలగాలను, ఈవిఎమ్ తరలింపుకు ఏర్పాట్లను భారత ఎన్నికల సంఘం సిద్ధం చేస్తున్నదని కూడా ఆయన తెలిపారు.

DESK

REWARD

గత శనివారం విజయవాడలో రోడ్ షో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై రాయి విసిరిన వ్యక్తి ఆచూకి తెలిపినవారికి రెండు లక్షల రూపాయల నజరానా ఇవ్వనున్నట్లు పోలీసులు ప్రకటించారు.  ఈ దాడిలో ముఖ్యమంత్రి నుదుటికి గాయమైంది. దీంతో నిందితుడు ఆచూకి తెలిపిన వారికి పోలీసులు రెండు లక్షల రూపాయల నజరానా ప్రకటించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచుతామని కూడా పోలీసులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

PN

EC

లోక్ సభ ఎన్నికల మొదటివిడత ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్ మెంట్ సంస్థలు 4 వేల 650 కోట్ల రూపాయల విలువైన నగదును, వస్తువులను పట్టుకుంది. 2019లో జరిగిన ఎన్నికల్లో పట్టుకున్న 3 వేల 475 కోట్ల రూపాయల కంటే ఇది అధికమని భారత ఎన్నికల సంఘం తెలిపింది. వీటిలో 40 శాతం మాదకద్రవ్యాలు వున్నాయని వెల్లడించింది. గత మార్చి నుంచి ప్రతిరోజు వంద కోట్ల రూపాయలను పట్టుకున్నట్లు తెలియజేసింది. ఎన్నికల్లో అక్రమ పద్ధతులను అరికట్టేందుకు ఎన్నికల సంఘం చిత్తశుద్ధితో చేస్తున్న కృషికి ఈసి స్వాధీనం

చేసుకున్న డబ్బు ఒక ఉదాహరణ అని, ఇందువల్ల చిన్న పార్టీలు, తక్కువ వనరులున్న పార్టీలకు ప్రయోజనం కలుగుతుందని తెలియజేసింది.

NSD

కరీంనగర్

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ముజమ్మిల్ ఖాన్ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని తెలిపారు.

పిటిసి కరీంనగర్

నల్గొండ

లోకసభ ఎన్నికలలో పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో హోమ్ ఓటింగ్ కు  దరఖాస్తు చేసుకోవచ్చని నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. 85 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ విధానం కల్పించినట్లుగానే, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులకు కూడా హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందని కలెక్టర్ అన్నారు.

పిటిసి నల్గొండ

IMD-MONSOON

దేశంలో ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కావచ్చునని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. కొత్త ఢిల్లీలో ఈరోజు భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎమ్.రవిచంద్రన్ విలేకర్లతో మాట్లాడుతూ... జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నమోదయ్యే నైరుతి రుతుపవనాల వర్షం నికరంగా 106 శాతం నమోదవుతుందని తెలిపారు. దేశ నైరుతి, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం సాధారణంగా వుంటుందని అన్నారు. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 31 వరకు దేశ వ్యాప్తంగా వర్షపాతం నికరంగా 57 సెంటీమీటర్లు నమోదు కావచ్చునని అన్నారు. వర్షాకాలం ప్రారంభంలో ఎల్ నినో పరిస్థితి బలహీనంగా వుండవచ్చునని ఆయన సూచించారు.

NSD

WEATHER

పెద్దపల్లి, జయశంకర్ భూపాల్ పల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో వడగాల్పులు వీచవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే పరిస్థితి బుధవారం నాడు మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, హనుమకొండ, వరంగల్, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో కొనసాగవచ్చునని అధికారులు తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో ఉష్ణోగ్రత 2 నుంచి 3 డిగ్రీలు పెరగవచ్చును.

PN

భద్రాచలం

సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. ఈరోజు భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరుగనున్న మిథిలా స్టేడియంలో ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా సీతారాముల వారి కళ్యాణం జరిగే పవిత్ర స్థలం భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు.

PN

NHAI-WORKSHOP

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఈ రోజు కొత్త ఢిల్లీలో పర్యావరణం, అడవులపై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించింది. పర్యావరణ హితమైన పద్ధతులను అవలంభిస్తూ, దేశపు జాతీయ రహదారుల మౌలిక సదుపాయాలను విస్తరించడంపై ఈ అవగాహన కార్యక్రమం దృష్టి సారించింది. ఈ సందర్భంగా అడవుల శాఖ డైరెక్టర్ జనరల్ జితేంద్ర కుమార్, రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జయంత్ తదితరులు మాట్లాడారు.

NSD

GANJA SEIZURE

హైదరాబాద్ లో ఒక కిరాణా కొట్టు నుంచి 6 వేల 400 గంజాయి చాక్లెట్లు వున్న 160 ప్యాకెట్లను సైబరాబాద్ ప్రత్యేక పోలీసు బృందం పట్టుకుంది. కొట్టు యజమాని మనోజ్ కుమార్

ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ చాక్లెట్లతో పాటు, నాలుగు కిలోల గంజాయి పౌడర్ ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.  ఒక్కో చాక్లెట్ 40 రూపాయలకు అమ్మే ఉద్దేశ్యంతో మనోజ్ కుమార్ కోల్ కత్తా నుంచి ఈ గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేశాడని అధికారులు తెలిపారు. కోల్ కత్తాకు  చెందిన వ్యాపారి పరారిలో వున్నాడు.

PN

**KISHAN REDDY:** Union Minister and State BJP President Kishan Reddy staged a Rythu Deeksha at the party office today. Addressing the gathering, Kishan Reddy highlighted injustice faced by farmers under previous regime, accusing the current administration of neglecting agricultural concerns. Condemning the Congress government for failing to fulfil promises made to farmers, he criticized Chief Minister Revanth Reddy for making empty assurances to farmers. He assured BJP's commitment in supporting farmers and promised to continue advocating for the implementation of agricultural welfare programs. He called upon the people to hold the Congress party accountable for its unfulfilled promises. He praised the initiatives undertaken by the Narendra Modi government to uplift agriculture, including the provision of subsidies, infrastructure development, and measures to prevent fertilizer black marketing. ---PN/12

**KAVITHA:** The Rouse Avenue Court in Delhi today sent BRS MLC Kavitha to judicial custody till April 23 in connection with a corruption case linked to the Delhi excise policy scam case. She was produced before the court on the expiry of her three-day police custody granted earlier. Though the CBI sought 14-day judicial remand, the Special Court awarded only nine days of judicial custody. The CBI argued that Kavitha did not cooperate with them during the interrogation in connection with the case. Speaking to media after coming out of the court, Kavitha said she was not in CBI custody, but the BJP custody and alleged CBI is asking the same questions that are being said by the BJP in public..---NSD/9